


# తెల్లారితే భయపడే వాళ్ళు

ప్రపంచంలోని దేశాలన్నీ తన దగ్గరే ఆయుధాలు కొని, ఒకదాన్నొకటి చంపేసుకుంటూంటే ఎంత బాగుంటుంది! అని నిక్సన్ కల గంటున్నట్లే, 'ఈ రాతిరిగానీ తెల్లారకుంటే, సామీ!' అని అంబలి ఓబిగాడు అయుదు మార్లా ఒకటో సారో, వెయ్యిన్నీ పదకొండో సారో అనుకుంటున్నాడు. అమెరికా అధ్యక్షుడైన వాడి కోరిక్కే ఆటంకా ఎదురవుతున్నప్పుడు అంబలి ఓబిగాని కోర్కె అస్సలు వినవలసిన పనే లేదని ఆ 'సామి'కి తెలుసు. అందువల్లి తెల్లారకుండా ఉండడానికి ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిన్న సందేళ 'పెద్దమంచులు పొద్దున కొత్త ఖాయం పేసినరయ్యో'




లేదు. దగ్గరకొచ్చినా ఆ పిల్లది మొగుని తావు కుచ్చెళ్ళగట్టి రుద్దుతూనే ఉంది. గోయిందరెడ్డి ఉగ్గురుడైనాడు.

"మాదిగెలంజా! మొగునికి వాసన బిళ్ల రుద్ది వక్కలో ఏసుకోవాలనుకున్న వేమే?" అని రంకేసినాడు. నేను వణికి పోతున్నాను.

"మా కట్టంతో కొన్నాము. మేం వాసనబిళ్ల రుద్దుకుంటాము. సెంటు బూసుకుంటాము. నీ కెందుకు నొప్పి?" అందిరా అబ్బి. ఆ యెంటనే నా కళ్లు బైర్లు గమ్మినై. గోయిందరెడ్డి చేతిలో ములుగర్ర ఎగిసింది. కోడలికి ఎడమ కన్ను గుడ్డిగిరి రగతం కొట కొటా కారింది. కుడి రొమ్ము చీలిపోయింది. అదేం ఆడదో కానీ, అబ్బి, ఏడవలేదు. అస్సలు నోరెత్తలేదు. వంగి రాయి తీసుకుంది. గోయిందరెడ్డి గిరగిరా తిరిగి కొండలా కూలిపోయినడు. వాళ్ల వాళ్ళొచ్చి మోసుకపోయినరు. మరునటి రోజు తెల్లారేసరికి నా కోడలు— నా బంగారుతల్లి ఒంటిమీద గుడ్డ లేకుండా వంక దొరువుకాడ శవమై పడుంది. మనేదితో కొడుకు మంచ మెక్కి మల్లి దిగకుండా పోయినాడు. నాల్రూపాయల బాకీదారుడు నల్లమేకనూ, పది రూపాయ లోడు బర్రెగొడ్డునూ పట్టుకు పోయి నారు. కోడలూ, కొడుకూ పోయినాక సల్లని తల్లి దయసేసి సూపు తీసేసింది. ఇట్టా మిగిలిపోయినాను. నే సెప్పే దేమంటే నీ యబ్బ కాలంలో కంటే లోకం మంచిగా మారిపోతాంది. మాదిగోడూ మనిషేని ఒప్పేసుకుంటున్నారు కొంద రన్నా. మన బతుకు లంటావా, అయి మారవు. ఆయెట్టా మారతయి? బెమ్మ దేవుడు రాసేసినాడు ఖాయంగా. అది తుడిసేది వాన్చేతనే కాదు.'

'తుడిసేది రానోడు ఎందుకు రాసినడో ఎదవముండా వాడు. . . అంది నాగమ్మ కసవు ఊడుస్తూ.

'దేవునితిట్టకు, కండ్లుపోతయవ్మో.'

'నీ కండ్లు పోయింది అందు క్కాదే మోసే.

'నేను పాపం జేసుకున్నాను గనకనే కండ్లు బోయినై.'

'నీ కోడలో?'

'అదీ. . . అంతే! ఏ జలమలో జేసుకుందో?'

'నోరు మూసుకో! నీ కండ్లముందు దాన్ని ఆ గోయిందరెడ్డిగాడు తంతూంటే సూత్తుండిపోయినావు—కళ్లముందు వాని పాపం జూత్తూనే, ఎనకెప్పటిదో దాని పాప మంటవేం, ఎదవ ముసిలోడా? నువు మద్దెలో గాలేదు, మొదట్నించి గుడ్డోనివే!'

'అదంతా దాని కరమ లేయే! ఎవరెవరి కరమ ఎట్టాఉంటే అట్ట జరుగుతది...'

'నీ కరమ బాగలేదు, ఊరుకో! నా సేతిలో పొరకుంది. నిన్ను గొట్టే నీ లాంటో ళ్లందర్నీ కొట్టినట్టయితది . . .' వాళ్ల మాటలు వింటూ కూచున్న ఓబిగాడు ఉలిక్కిపడి లేచాడు.

'ఈశరయ్య వచ్చేసినాడ్రా, ఈశరా! ఏమే! నే బోతన్నా. తుమ్మ తోపులో దాక్కొని రాతిరి కొత్తా. నింత బువ్వ ఉండనీయే. . .'

'యాడికి పోతవు? రేపు మాత్తరమో?'

'రేపు సంగతి రేపు. . .'

'దాక్కో వద్దు, పీక్కో వద్దుగాని, నాయినా, నువ్వొకరికి పో! నే నొకరికి పోతా. ఇంట్లో ఉన్నవాళ్ల కింత బువ్వ దొరుకుతది.'

'నువ్వెందుకే? నే బోతా. ఇయ్యాలకి పన్నెండో రోజు కాన్పయి. పచ్చి ఒళ్లూ లేదు, ఏం లేదు—బాగుంది. ఇంటి కాడ పిల్లోళ్లను జూసుకో. . .'

'పసిగుడ్డు నిడిసిపోతే నే నెట్టా జేసేది? నీ కొడుకు దగ్గర నువ్వే ఉండు. నా కొడుకును నేను మోసుకునే పోతున్నాను.'

'ఏం జేత్తాం? పోయిరా, అమ్మా! ఈళ్లకు బువ్వ నే జూసుకుంటలే,' కర్ర కొట్టుకుంటూ లేచాడు సెన్నయ్య తాత.

* * *

ఎండ చురుగ్గా తాకుతూంది. ఒక వేపునించి కోత తరుముకొస్తున్నా మిగిల్న పైరు అప్పుడప్పుడూ వీచే పిల్లగాలికి సంతోషంతో ఒరిగిపోతూ గలగలా నవ్వుకుంటూంది. గట్టుమీద ఈశ్వరయ్యనాయుడు నెత్తి మీద గొడుగేసుకుని, కళ్లకు చలువద్దాలు పెట్టుకుని, కాళ్లకు చెప్పులేసుకుని చూస్తున్నాడు. నలుగురితో పాటు మునుములో ఉన్న నాగమ్మ చెమట చుక్కలు జారి పడి, భూమితల్లి పొంగి పోతూందో, క్రుంగి పోతూందో తెలీదు గానీ, నాగమ్మ కడుపులో సప్త సముద్రాలూ, భూమ్యాకాశాలూ గిరగిర తిరుగుతూన్నాయి. ఈ ఒత్తిడి, ఈ నరకం భరించలేనని లోని ప్రాణం

## తులసీకృష్ణ

ఆదిమధ్యాంతరహితుడైన దేవదేవునితో మొర పెట్టుకుంటూంది. 'అమ్మో!' అని పడిపోయింది నాగమ్మ. తోటి కూలీలు పరుగెత్తి వచ్చి, నాగమ్మ నెత్తుకుని, కందిసాలు కింద పడుకో బెట్టారు. నాయుడు కేక లేస్తూన్నాడు.

'ఒసే, ఎక్కడికే?. . . ఒరెరే. . . పనొదిలి పెట్టి కందిసాలు కింద కూచుని ఆడుకుంటారేమే?'

'నాగమ్మకు నొప్పు లొత్తున్నాయి' అంది సన్నమ్మ.

'దాని కొక్క దానికేనా? మీ కందరికీ నొప్పులెత్తుకున్నయా? లేయండశా . . . పొద్దు కోసం సూత్తుంటారు. సల్లగా కందిసాలు కింద పండుకునుంటుందిలే. మీరు పన్లో కొంగండి. పని కుంటు జేత్తివే, నాగీ! కాస్పంత అరజంటు గుంటే ఇంటికా డుండగూడదూ? వచ్చిందానివి సాయింతరం దాకా ఉండింటే నా పని అయిపోయేది. ఇంటికి పోయినాక నీ ఇట్టం. నా కరమ! నాకు పని కొచ్చి నప్పుడే ఈ గొడవ! పని కొదవయితే అవతల హైదరాబాదు ప్రయాణముంది. పెద్దినాయుని కొడుక్కు కాంగిరెసు టికెట్టు గావాల. అంతా కర్చి తగులు కోకపోతే ఆ పక్కరెడ్డిగాడుకొట్టేత్తడు... తీయండి. కోతయిపోవాల. రే! సల్లోడా! లే. . . దొంగ లంజకొడక! మొగముండ కొడుకువు నువ్వేం జూత్తవు? ఏమే, లేయరూ? ఎంత పని జేత్తివే, నాగీ!'

మగవాళ్ల తలలకు చుట్టుకున్న గుడ్డలు లాక్కొని ఆడవాళ్లు నాగమ్మకు మెత్తపరిచారు. తరవాత అందరూ పనిలో కలిశారు. వాళ్ల చేతులు ఎందుకో వణుకు తున్నాయి. కందిసాలు కింద కేక వినిపించి నప్పుడల్లా ఉలికిపడి వెనక్కి తిరిగి చూస్తున్నారు.

'మీ పని కానీండ్రా! నాగీ! అరవకే... నువ్వు సెయ్యకపోతివి. వాళ్ల నెందుకు సెడగొట్తవే?' పసిబిడ్డ కేకతో ఆడవాళ్లంతా పరుగు నొచ్చేశారు. సన్నమ్మ చేతనున్న కొడవలితో పిల్లోడి బొడ్డు కోసింది. చేయవలసిన పనులు గబగబా చేస్తూన్నారు.

'రండ్రా తొందరగా. పొద్దు తిరుగు

# నే నిక్కడ క్షేమంగానే ఉన్నాను

## 'కవిత'

[ విజయం సిద్ధించింది. బాంగ్లాదేశ్ విమోచన సమరం అప్పుడే ముగిసింది. ఒక పౌరుడు సరిహద్దు ప్రాంతంలో అటు ఇటు తిరుగుతున్నాడు. హఠాత్తుగా ఒక చోట ఆగి అటు వైపుగా చూచి కన్నీరు తుడుచుకున్నాడు.

అది సమరోత్సాహంలో వీరస్వర్గాన్ని అలంకరించిన ఒక భారత సైనికుని శవం తాలూకు శిథిలమైన శరీరం. ఆ భయానక దృశ్యాన్ని చూడలేక కళ్ళు మూసుకున్న ఆ పౌరునికి ఏదో ఘోష లీలగా వినిపించడం మొదలు పెట్టింది. ]

ఎందుకు, మిత్రమా, ఏడుస్తున్నావు?
నా కిక్కడ బాగానే ఉంది
నా కోసం పరితపిస్తా వెందుకు?
నే నిక్కడ క్షేమంగానే ఉన్నాను.
ఉరికి వేలాడుతున్న నా కనుగుడ్లు చూడలేక
కళ్ళు మూసుకుంటున్నావా?
చివికి చిల్లులు పడిన నా పుర్రె మీద
కవిత్వం కట్టే కాగితాలు పాడుచేయా
అనుకుంటున్నావా!
చివికి చెదిరిపోయిన నా ఎముక ముక్కల
స్మారకార్థం చందాలను పోగుచేయా
అనుకుంటున్నావా?
ఒద్దు—
నలిగిపోయిన ఈ గుండెలకు
బిరుదు లేవీ తగిలించవద్దు.
శిథిలమైన ఈ శల్య మందిరానికి
ధ్వజస్తంభాలేవీ ఎత్తించవద్దు
చీము నెత్తురు లేని ఈ చింపిరి తోలుకు
చందనపు కట్టెలతో తగులబెట్టించవద్దు.
నీ కోసం, మీ అందరికోసం —
తూటాల తూట్లతో మా శరీరాలకి
తోరణాలను కట్టుకున్నందుకు;
మీ ఇంటి గాజు తలుపులు బద్దలవకుండా
మా ఎముక ముక్కలను ఇనుప కమ్మీలుగా
మార్చి అడ్డుపెట్టి నందుకు;
నువ్వు చెయ్యాల్సిం దిది కాదు.
చెదిరి పోయిన నా వెన్ను పూసలను
ఇనుప తీగకు గ్రుచ్చి, నా వీరత్వాన్ని నువ్వు
వస్తు ప్రదర్శన శాలకు విక్రయించే బదులు,
నా పెళ్ళాం మెడలో తెగి, జారిపోయిన
నల్ల పూసలకు నువ్వా ఒక పసుపు
పచ్చని నూలుపోగు నివ్వగల వేమో చూడు.
కరడు గట్టిన తన జీవిత కళికను
ఎలా వెలిగించాలో తెలియక
కన్నీటిలో కుందులను నింపుతున్న
నాతోటి బాటసారికి ను వ్వేమైనా
వెలుగు చూపించగలవేమో చూడు
కన్న తండ్రి కేమయిందో తెలియక
తండ్రిపటం ప్రక్కన నిలబడి, నవ్వుతూ
పూమాలలతో కారులో ఊరేగుతున్న
నా కన్న బిడ్డల నిండు భవిష్యత్తు
నిప్పులపాలు కాకుండా చూడు.
మన దేశానికి రక్షణగా మే మిక్కడ
ప్రాణాలలో కంచు గోడలకి మూసలు పోసి,
స్థిరంగా, క్షేమంగానే ఉన్నామని
మన వాళ్ళకు చెప్పు.
ఎందుకు, మిత్రమా, ఏడుస్తున్నావ్?
మే మిక్కడ క్షేమంగానే ఉన్నాం. *

తాంది. పన్న రగలేదు. పొయింతరం జాసుకొవచ్చులే దాని సంగతి. . . పని కానిండి!' నాగమ్మ మగతగా పడి పోయింది.

దొంగచాటుగా వంతు లేసుకుని ఒంటేలుకని వచ్చి, ఒకొక్కరే ఆడ వాళ్ళు చూసి పోతున్నారు. పొద్దు బారె డుండనగా వచ్చేశాడు ఈశ్వరయ్య బావ మరిది రామానాయుడు సైకిల్ మీద.

'ఏంరా, రాముడూ! ఏమయింది?' అదుర్దాగా అడిగాడు. రామానాయుడు చెప్పుతూన్నాడు. 'మాఅక్క కాన్పయింది. మగపిల్లోడు. . . నాయన జీపులో డాక్టరమ్మను తీసుకొచ్చినాడు. నూర్రూపాయలు తీసుకుంది.'

'ఓరి నీ నూర్రూపాయల మీద బండబడిరి. . . డబ్బు దేముంది? తల్లీ, పిల్లోడూ బాగుండారు గదా? కాన్పయేతలికి మీ యక్క కానా కట్ట పన్నదా? ఉరే. . . నేను తొందరగా నూడాలగానీ, నువ్విక్కడే కోత కాడుండు! సైకిలుమీద నేను బోతా. . .'

'అందర్నీ పొమ్మంటే పోలా. . .' నసిగాడు రామానాయుడు.

'ఓర్నినాయాలా? బారెడు పొద్దుంది. ఊరికే చేత్తున్నారా? కూలియ్యాల్రా వాళ్ళకు. నువ్వుండు.

'అక్కడెవరు? పండుకున్న ట్లుందే!'

'అదా! పన్లో కొచ్చి కాన్పయిందని సల్లగా పండుకుంది.' నవ్వుతూ సైకి లెక్కాడు ఈశ్వరయ్యనాయుడు. బావ అటు వెళుతూనే రామానాయునికి ఇంటి కెళా లనుంది కానీ, 'ఊరికే చేత్తున్నారా! కూలియ్యాల్రా వాళ్ళకు. బారెడు పొద్దుంది' అన్న మాట జ్ఞప్తి కొచ్చి ఆగిపోతున్నాడు. ఎంత ఆగినా పొద్దు కూకకముందే ఇంక ఆగలేక ఇంటికి దారి తీశాడు రామానాయుడు. నాగమ్మ నెట్లా తీసుకుపోవాల? కొందరు ముందుగా వెళ్ళి బాడుగ కెవరినేనా బండి తీసుకురావ డానికి తలో పది పైసలు చందా ఒప్పు కున్నారు.

చందాకు అంతా ముందుకొచ్చారు. కానీ, అక్క డుండటాని కెవరూ మిగ ల్లేదు. ఎంత త్వరగా వెళ్తే అంత త్వరగా ఇళ్లకు పరుగెత్తడానికి అందరికీ తగిన కారణా లున్నాయి. ఏం జెయ్యాల?

అంతా వెళ్లిపోతే, నాగమ్మ మగతగా ఉంది. ఏ తోడేలన్నా పసిగుడ్డును నోట కరుచుకున్నా దిక్కు లేదు. ఆఖరికి నన్నమ్మ పిల్లదా న్నెత్తుకుంది. ఇద్దరు మగవాళ్ళు నాగమ్మ నెత్తుకున్నారు. నాగమ్మ కళ్ళు తెరిచింది. పడమట దూరంగా రెండు తాటిచెట్ల అప్పుడు పుట్టిన నెత్తుటి కందులాంటి సూర్యుని సందిట్లో మోసు కుని ఎక్కడికో పోతున్నట్లు కనిపించింది.

* * *

ఉన్న ఒక్క కుక్కిమంచాన్నీ కొత్తగా బాలింతగా 'బాయి'నయిన నాగమ్మ కిచ్చేసి తనకు నేలమీదనే ఏర్పాటు చేసుకుంది అచ్చిమి. ఓదిగా దంటూన్నాడు.

'పుల్లారెడ్డి కూలియ్య లేదు, పాత బాకీలు పెల్లగట్టుకున్నడంట. నాగమ్మ కూలి ఈశరయ్య నడిగితే, ఆయన తిట్టి నాడు. నాగమ్మ పనేం జేయలేదనీ, పైగా అందర్నీ సరిగ పన్జేయకుండా జేసిందనీ, కోత కొదువ పడిందనీ కేక లేసినాడు. అందువల్ల మనకు బువ్వ లేదు. మంచి నీళ్ళు తాగి పండుకుందాము. తెల్లారితే మళ్ళా కట్టముంది. సామీ! దేవుడా! బువ్వ లేకపోతే పోయె. . . ఇయ్యాలగనీ తెల్లారకుంటే సాల్రా, తండ్రీ!' ఆడవాళ్ళు మాట్లాడలేదు. కొయ్యకి కట్టిన దీపం మాట్లాడకుండా చీకటితో పోరాడు తూంది. నాగమ్మ చేయి పసివాడికి ఒత్తిడి కాకుండా తాకుతూంది.

'ఒరే, నాయినా! నువ్వుమాత్రం తెల్లార్తే భయపడే జాతిలో సేరవాకు. రొమ్ము ఇచ్చి రమ్మని పిలు నా రొమ్ము లోంచి, రగతంలోంచి, పాణంలోంచి ఊరి, నీ లోపలికి జేరే పాలు ఏం జెపుతయో గ్యాపకం పెట్టుకో! ను వ్వీరోజు ఒక అడ్డానికి కుక్కలా పుట్నావు. మరోడు మరో అడ్డానికి పువ్వులా పుట్నాడు. వాని పక్కన డబ్బు, డాకటర్లు—ఒక్కటి కాదు, పెపంచమంతా ఉంది. వాడు పుట్టక ముందునించే వాని కోసం కానుకు నుంది. నీకు?. . . ఈ పొద్దు నీ తల్లి పడిన బాద, అవుమానం మరిసిపోవాకు! ఈ తేడా తుడిసేడానికే నువ్వు బతుకు, కొడకా!' *